ప్రతి కుటుంబానికీ సంక్షేమ లబ్ధి

● ఎమ్మెల్యేలు డాక్టర్ తిప్పేస్వామి, మాలగుండ్ల శంకరనారాయణ

మడకశిర రూరల్: సంక్షేమ పథకాలు అందించి పేదల అభ్యున్నతికి పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌ను మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి విజ్ఞప్తి చేశారు. జీవీ పాళ్యం గ్రామసచివాలయ పరిధిలోని నీలకంఠాపురం, దాసప్పపాళ్యం గ్రామాల్లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే తిప్పేస్వామి ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ లబ్ధిని వివరించారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా పరిష్కారిస్తామన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు తమ కుటుంబానికి భరోసా కల్పించాయన్నారు. తాము జగనన్న వెంటే ఉంటామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం వైఎస్ జగన్ అమలు చేసి ప్రతి ఇంటికీ లబ్ధిని చేకూర్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన్ను ఆశీర్వదించాలని కోరారు. అంతకుముందు నీలకంఠేశ్వర దేవాలయం వద్ద మాజీ మంత్రి రఘువీరారెడ్డిని ఎమ్మెల్యే తిప్పేస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, సింగిల్ విండో అధ్యక్షులు రామిరెడ్డి, వైస్ ఎంపీపీలు మూర్తి, శ్రీరామరెడ్డి, మాజీ ఎంపీపీ బజ్జప్ప, మాజీ ఎంపీటీసీ నాగేంద్ర, ఎస్సీ సెల్ నాయకులు తిప్పేస్వామి, వివిధ కమిటీల నాయకులు సత్యనారాయణ, జమ్మానిపల్లి మూర్తి, నరేష్‌రెడ్డి, జయరాజ్, కృష్ణారెడ్డి, ముద్దారెడ్డి, మారుతి, చాంద్‌బాషా, హనుమంతరాయప్ప పాల్గొన్నారు.




సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి, సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

సీఎం జగన్ చేసిన మేలును మరువలేం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకం ద్వారా మా కుటుంబానికి ఎంతో లబ్ధి జరిగింది. నాలుగు సంవత్సరాల్లో వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా రూ.1,08,000, వైఎస్సార్ చేయూత ద్వారా రూ.37,500, రైతు భరోసా రూ.40,500, పంటల బీమా ద్వారా రూ.1,252, సున్నా వడ్డీ (రైతు) రూ.3,867, సున్నా వడ్డీ రూ.1,537 చొప్పున మొత్తం రూ.1,92,656 లబ్ధి పొందాం. సీఎం చేసిన మేలును మరువలేం.

–లక్కమ్మ, నీలకంఠాపురం గ్రామం, మడకశిర మండలం

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

గోరంట్ల: పేదల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్ అనేక పథకాలు ప్రవేశపెట్టారని, వచ్చే ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించాలని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. మండలంలోని రెడ్డి చెరువుపల్లి గ్రామంలో సర్పంచ్ వినోద్ నేతృత్వంలో గురువారం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి నాలుగు సంవత్సరాల్లో ఆయా కుటుంబాలకు జరిగిన సంక్షేమ లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై అసత్య ఆరోపణలకు దిగుతున్నాయని మండిపడ్డారు. చంద్రబాబుకు వంత పాడుతూ ఎల్లో మీడియా అసత్య వార్తా కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందన్నారు. ఇలాంటి వాటిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ లక్ష్మనరసప్ప, మండల ఉపాధ్యక్షుడు నాగభూషణరెడ్డి, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరెడ్డి, బూదిలి, వానవోలు సహకార సంఘాల అధ్యక్షులు రఘురామిరెడ్డి, రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ లక్ష్మినారాయణరెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, నరేష్, బయపరెడ్డి, తహసీల్దార్ రంగనాయకులు, ఎంపీడీఓ రఘునాథగుప్త పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ జలకళ బోర్ల పరిశీలన



రొద్దంలో బోరును పరిశీలిస్తున్న అధికారులు

రొద్దం: జలకళ పథకం ద్వారా ఏర్పాటు చేసిన బోర్లను సోషల్ ఆడిట్ అధికారులు పరిశీలించారు. ఆర్ మరువపల్లి, కంచిసముద్రంతో పాటు మండలంలో మొత్తం 86 బోర్లను తవ్వారు. రొద్దం తదితర రైతులకు సంబంధించిన బోర్లను తనిఖీ చేశారు. బోర్ల లోతు, నీటి మట్టాన్ని పరిశీలించారు. వైఎస్సార్ జలకళ సామాజిక బృందం సభ్యులు డీఆర్‌పీ సురేష్, ఏపీడీ అసిస్టెంట్ మనోహర్ పాల్గొన్నారు.

నేడు గడప గడపకూ...

మడకశిర రూరల్: వైబీహళ్లి గ్రామ సచివాలయ పరిధిలోని జిల్లెడుకుంట గ్రామంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మంజునాథ్ తెలిపారు.

మృతుడి కుటుంబానికి రూ.2 లక్షల చెక్ అందజేత



లక్ష్మీకాంతమ్మకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

గోరంట్ల: మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన రైతు నారాయణప్ప జనవరి మాసంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈయన పాలసముద్రం సహకార సంఘంలో సభ్యుడు కావడంతో జనతా బీమా పథకం కింద ప్రభుత్వం రూ.2 లక్షలు మంజూరు చేసింది. ఆ మొత్తాన్ని నారాయణప్ప భార్య లక్ష్మీకాంతమ్మకు ఎమ్మెల్యే శంకరనారాయణ గురువారం అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు పాటూరి శంకరరెడ్డి, గోరంట్ల సహకార బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, సీఈఓ సందీప్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు 23న పరీక్ష

హిందూపురం టౌన్: సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి, ఇంటర్ మీడియట్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 23వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని మలుగూరు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మధుసుదన్ రావు గురువారం పేర్కొన్నారు. 5వ తరగతి ప్రవేశానికి పరీక్ష ఉదయం 10 నుంచి 12గంటల వరకు, ఇంటర్ మీడియట్‌లో ప్రవేశానికి మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు.

రొళ్ల: దొమ్మరహట్టి గ్రామ సమీపాన అగళి మండలానికి వెళ్లే జాతీయ రహదారి పక్కన గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశం కోసం ఈ నెల 23వ తేదీన రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు.

భూసర్వే పరిశీలన



సర్వే రాళ్లు నాటిస్తున్న ఆర్‌డీఓ భాగ్యరేఖ

గోరంట్ల: ఓబుళపురం, దేవుల చెరువు రెవెన్యూ గ్రామాల పరిధిలో చేపట్టిన భూసర్వే తీరుతెన్నులను గురువారం పుట్టపర్తి ఆర్‌డీఓ భాగ్యరేఖ పరిశీలించారు. సర్వే నెంబర్ల వారీగా స్వయంగా రాళ్లు నాటించారు. తహసీల్దార్ రంగనాయకులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి సీఎం జగన్ కృషి



శెట్టిపల్లిలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలో పాల్గొన్న మధుమతి

చిలమత్తూరు: ఏపీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రస్థానంలో నిలపడమే సీఎం జగన్ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి అన్నారు. శెట్టిపల్లిలో గురువారం ఆమె ప్రజలతో 'మమేకం' కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి సంబంధించిన స్టిక్కర్లు అంటించారు. నాయకులు రవీంద్రరెడ్డి, కుమారస్వామిరెడ్డి, గంగాధర్‌రెడ్డి, అజయ్, అనిల్‌రెడ్డి, శ్రీనివాసమూర్తి, ఈడిగ సూర్యనారాయణ, నాగరాజుస్వామి, హరి, చౌడప్ప పాల్గొన్నారు.

2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

● ఎమ్మెల్యే శంకరనారాయణ



కార్యకర్తలతో సమావేశమైన శంకరనారాయణ

రొద్దం: 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా శ్రమించి జగనన్నను రెండో పర్యాయం ముఖ్యమంత్రిని చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ఎమ్మెల్యే శంకరనారాయణ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆ పార్టీ నాయకుడు నగరూరు నారాయణరెడ్డి నివాసంలో గురువారం ఆయన కార్యకర్తలతో సమావేశమయ్యారు. కొంత కాలంగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్న నగరూరు నారాయణరెడ్డి, కార్యకర్తలతో చర్చించారు. నగరూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇకపై ఎమ్మెల్యే శంకరనారాయణ వెన్నంటి ఉంటూ వైఎస్సార్‌సీపీ బలోపేతానికి పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి సమష్టిగా పని చేయాలన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, పెనుకొండ ఎంపీపీ భర్త రామ్మోహన్‌రెడ్డి, కొండలరాయుడు, పెద్దకోడిపల్లి నరసింహులు, రెడ్డిపల్లి రఘు, మాజీ డీలర్ యల్లప్ప, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజి, శంకర్‌రెడ్డి, రొద్దం కొత్త ఎస్సీ కాలనీ శ్రీరాములు, బీదానిపల్లి అశ్వర్థప్ప, గొబ్బరంపల్లి నరసింహులు, చిన్నకోడిపల్లి రామచంద్రారెడ్డి, ధనుంజయ పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



హిందూపురం: మంటలు ఆర్పడంపై డెమో ద్వారా వివరిస్తున్న అగ్నిమాపకశాఖ అధికారులు

మడకశిర: పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో గురువారం అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రెజరీ ఆఫీసర్ ఉమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వారోత్సవాల ద్వారా ప్రజలు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన పెంచుకున్నారని తెలిపారు. ఫైర్‌ఆఫీసర్ విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

హిందూపురం: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ, గ్యారేజ్ సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. వేసవిలో ఏసీ బస్సు, గ్యారేజ్‌లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్ఎఫ్ఓ ప్రభాకర్ వివరించారు. డీఎం శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి



మాట్లాడుతున్న ఏడీజె శైలజ

హిందూపురం: విద్యాభ్యాసంతోపాటు సమాజాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని అదనపు జిల్లా జడ్జి శైలజ పిలుపునిచ్చారు. కొటిపి రహదారిలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను గురువారం జడ్జి సందర్శించి న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు క్రమశిక్షణ, సంస్కారాన్ని అలవర్చుకోవాలన్నారు. గురువులు, తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని సాధనకు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాలతో జరిగే అనర్థాలను వివరించారు. గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ నాగమణి, న్యాయవాదులు కళావతి, సవేరా, లోక్ అదాలత్ సభ్యులు శారద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల మట్టి దందా



స్టేషన్‌కు తరలించిన మట్టి ట్రాక్టర్లు

సోమందేపల్లి: నాగినాయని చెరువు గ్రామ సమీపంలో గిరిజన భూముల నుంచి ఇద్దరు టీడీపీ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా మట్టి తరలిస్తుండగా అఖిల భారత బంజారా సేవా సంఘం నాయకులు గురువారం అడ్డుకున్నారు. మూడు ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రెండు రోజుల క్రితం భూముల యజమానులు అభ్యంతరం తెలపగా టీడీపీ నాయకులు దౌర్జన్యం చేసినట్లు అఖిల భారత బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు అంజినాయక్ ఆరోపించారు. ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

కన్నడ నాట ముగిసిన నామినేషన్ల పర్వం



నామినేషన్ పత్రాన్ని అందిస్తున్న కృష్ణానాయక్



శిరలో కాంగ్రెస్ అభ్యర్థి జయచంద్ర నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న రఘువీరారెడ్డి

పావగడ: కర్ణాటక విధానసభ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పర్వం గురువారం ముగిసింది. పావగడలో మొత్తం 17 నామినేషన్ పత్రాలు దాఖలైనట్లు ఆర్వో అతిక్ పాషా తెలిపారు. 21న నామినేషన్ల పరిశీలన, 24న ఉపసంహరణ ఉంటుంది.

బీజేపీ అభ్యర్థి నామినేషన్

పావగడ బీజేపీ అభ్యర్థి కృష్ణానాయక్ నామినేషన్ కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. వేలాది మంది కార్యకర్తల మధ్య ఊరేగింపుగా వెళ్లి నామినేషన్ పత్రాలను ఆర్‌ఓ అతిక్‌పాషాకు సమర్పించారు.

మడకశిర: కర్ణాటక అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో అధికార బీజేపీని తరిమికొట్టాలని మాజీ మంత్రి రఘువీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం శిర కాంగ్రెస్ అభ్యర్థి జయచంద్ర నామినేషన్ దాఖలు సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో రఘువీరారెడ్డి పాల్గొని మాట్లాడారు.

కాంగ్రెస్ నుంచి జేడీఎస్‌లో చేరిక

పావగడ: స్థానిక సీనియర్ కాంగ్రెస్ నేత, మున్సిపల్ మాజీ చైర్మన్ అంజన్ కుమార్ యాదవ్,సతీమణి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ వీణా అంజన్ కుమార్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు. గురువారం జేడీఎస్‌లో చేరారు. అనిత బస్ యజమాని బాలకృష్ణ, మాజీ మున్సిపల్ సభ్యురాలు అన్నపూర్ణమ్మ, మున్సిపల్ ఉపాధ్యక్షురాలు శశికళ, ఆమె భర్త కోళ్ల బాలాజీ జేడీఎస్‌లో చేరారు. వీర్లగొంది గ్రామ పంచాయతీ సభ్యుడు బోరణ్ణ, రజవంతి రఘునాథ్, షావుకారు నాగరాజు, ఎస్ నాగరాజు, శివకుమార్, కోళ్ల బాలాజీ, సీకే పురం వెంకటేశ్‌రావ్, దొడ్డహట్టి జోగణ్ణ కాంగ్రెస్‌ను వీడి జేడీఎస్‌లో చేరారు.

'జగనన్నే మా భవిష్యత్'కు విశేష ఆదరణ

మడకశిరరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రజలనుంచి విశేష ఆదరణ లభిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. గురువారం నీలకంఠాపురం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 29 తేదీ వరకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని పొడిగించారని, వంద శాతం విజయవంతం చేయాలని సూచించారు. మండల జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, ప్రజా ప్రతినిధులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

హిందూపురం: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రజలనుంచి విశేష ఆదరణ లభిస్తోందని, దీంతో ఈ కార్యక్రమాన్ని వారం రోజుల పాటు పొడిగించినట్లు ఎమ్మెల్సీ మహమ్మద్‌ఇక్బాల్ అన్నారు. గురువారం పలువార్డుల్లో కౌన్సిలర్లు, కన్వీనర్లు పూర్తిచేసిన ప్రజాసర్వే పుస్తకాలను ఎమ్మెల్సీకి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా వార్డుల్లో పూర్తికాని ఇళ్లను కూడా ఈ ఐదురోజులు పర్యటించి పూర్తిచేయాలన్నారు. గురువారం మున్సిపాల్టీలోని 5,6,12,16,18,21,23,25,26,28,32 వార్డుల్లో జగన్ననే మా భవిష్యత్ కార్యక్రమం సాగింది. కౌన్సిలర్లు, గృహసారథులు, కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను ఓర్వలేక చంద్రబాబు, లోకేష్ ఎల్లో మీడియా ద్వారా చేయిస్తున్న తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. కౌన్సిలర్లు మారుతిరెడ్డి, రహమత్‌బీ, ముస్తాక్, మల్లికార్జున, చిన్నమ్మ, నాగమణి, రేష్మాబాను పాల్గొన్నారు.

మడకశిర: మడకశిర మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో గురువారం జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు ఉత్సాహంగా నిర్వహించారు. 4వవార్డులో జేసీఎస్ కన్వీనర్ విక్రమ్ ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు సతీష్,సైఫుల్లా, డీలర్ రవీంద్రారెడ్డి తదితరులు ప్రతి ఇంటికీ వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి సంబంధించిన స్టిక్కర్లు వేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

గుడిబండ: మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు మధ్య తేడా చూడాలని సూచించారు.

లేపాక్షి: చోళసముద్రం పంచాయతీ నాగానపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరించారు.

రొళ్ల: రొళ్లకొండ, రొళ్ల పట్టణం, మారుతీ కాలనీ, హులికుంట, నసేపల్లి, నసేపల్లిగొల్లహట్టి, జీబీ హళ్లి, కె.గొల్లహట్టి తదితర గ్రామాల్లో నిర్వహించిన 'మా నమ్మకం నువ్వే జగన్' 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రొళ్ల ఎంపీటీసీ సౌమ్య, హులికుంట సర్పంచ్ కరియమ్మ, వైస్ సర్పంచ్ రవికుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహసారథులు పాల్గొన్నారు.




ప్రజా సర్వే పుస్తకాన్ని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్‌కు అందిస్తున్న కౌన్సిలర్ రహమత్‌బీ

మడకశిర(అగళి): అగళి మండలంలో నరసంబూదిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ శివన్న,ఎంపీటీసీ సతీష్, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు.

పెనుకొండ రూరల్: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగలూరు బాబు ఆధ్వర్యంలో నాగలూరు, గుట్టూరు, గోనిపేట, రాంపురం, మునిమడుగు, అడదాకులపల్లి, దుద్దేబండ, కురుబవాండ్లపల్లిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు.



ముతుకూరులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



పెన్నానదిలో మట్టి రోడ్డు ఏర్పాటు పనులు



రోడ్డుకు మట్టిని తరలిస్తున్న దృశ్యం

రొద్దం: చిన్నకోడిపల్లి పెన్నానదిలో మట్టి రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు సచివాలయ కన్వీనర్ గోపాల్‌రెడ్డి గురువారం తెలిపారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు పెన్నానది ఉధృతంగా ప్రవహించడంతో రోడ్డు మొత్తం కొట్టుకుపోయి కందకూర్లపల్లి, చిన్నకోడిపల్లి గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. రాకపోకలు పునరుద్ధరించేందుకు ట్రాక్టర్లు, జేసీబీ ద్వారా మట్టిరోడ్డు వేస్తున్నట్లు చెప్పారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ

రొళ్ల: స్థానిక పోలీస్ స్టేషన్‌ను మడకశిర సీఐ సురేష్‌బాబు గురువారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. సీఐ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దుగా రొళ్ల మండలం ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. నిఘా పెట్టి శాంతి భద్రతలు పరిరక్షించాలన్నారు. ఎస్ఐ వెంకటరమణ, ఏఎస్ఐ బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

కేబుల్ పనుల పరిశీలన



కేబుల్స్‌ను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ ఇంద్రజ

హిందూపురం: పట్టణానికి నీటి సరఫరా అందించే గొల్లపల్లి రిజర్వాయర్‌లో రెండు రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ తీగలు కాలిపోయాయి. దీంతో పట్టణంలో మూడురోజులుగా నీటిసరఫార నిలిచిపోయింది. మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు కొత్త కెబుల్స్ తెప్పించి గురువారం పునరుద్దరణ పనులు చేపట్టారు. పనులను చైర్‌పర్సన్ ఇంద్రజ పరిశీలించారు. పనులు పూర్తిచేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. డీఈ నీరజా, ఏఈ సురేష్ పాల్గొన్నారు.

24 నుంచి మోడల్ ఎంసెట్

హిందూపురం టౌన్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 30 వరకు స్థానిక సప్తగిరి కళాశాలలో మోడల్ ఎంసెట్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి బాబావలి గురువారం తెలిపారు.

అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండ

హిందూపురం: సీఎం వైఎస్ జగన్ సారథ్యంలోని ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని 23వ వార్డులో కౌన్సిలర్ అయూబ్ ఆధ్వర్యంలో గురువారం రంజాన్ తోఫా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ పాల్గొని మహిళలకు వంట సరుకులు అందజేశారు.



రంజాన్ తోఫా అందజేస్తున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, కౌన్సిలర్ అయూబ్

చలివేంద్రాల ఏర్పాటు



హిందూపురంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం

గుడిబండ/మడకశిర/హిందూపురంటౌన్: ప్రజల దాహార్తి తీర్చేందుకు గుడిబండ తహసీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ నాగభూషణం ప్రారంభించారు. అగళి ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీపీ రేణుక, మడకశిర ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీపీ కవిత, ఎంపీడీఓ సోనిబాయి, హిందూపురంలో ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీఓ నరేంద్ర ప్రారంభించారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి



శీనా నాయక్ (ఫైల్)

పెనుకొండ రూరల్: వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈఘటన అడదాకులపల్లిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రమేష్ బాబు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన శీనా నాయక్(49)కు ఇద్దరు భార్యలు. మొదటి భార్య పదేళ్ల క్రితం భర్త, కొడుకును వదిలేసి వెళ్లింది. రెండో భార్య శారదా బాయితో కలిసి జీవించేవాడు. బుధవారం ఇంటి నుంచి బయటకి వెళ్లిన శీనానాయక్ తిరిగిరాలేదు. గురువారం గ్రామ సమీపంలో చెట్టుకు ఉరివేసుకున్న స్థితిలో విగతజీవిగా కనిపించాడు. పోలీసులు వచ్చి మృతదేహాన్ని పెనుకొండ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

గ్రామ పంచాయతీకి భవనం అప్పగింత

మడకశిర(అగళి): ఇరిగేపల్లిలో మైరాడ సంస్థ నిర్మించిన భవనాన్ని ఆసంస్థ ఈడీ జార్జ్ ఫెర్నాండేజ్, పీడీ శివశంకర్ గురువారం పంచాయతీకి అప్పగించారు. భవనం పత్రాలను సర్పంచు లక్ష్మమ్మ,గ్రామ కార్యదర్శి వేణుగోపాల్‌కు అందజేశారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి, జడ్పీటీసీ ఉమేష్, మాజీ ఎమ్మెల్యే సుధాకర్, వైస్ ఎంపీపీ హేమంతరాజు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగం

అమరాపురం: రబీలో బోరు బావుల కింద సాగైన వేరుశనగ పంట దిగుబడిపై పంట కోత ప్రయోగం నిర్వహించారు. గురువారం కే శివరం గ్రామంలో ఒక రైతు పొలంలో పంట కోత ప్రయోగం నిర్వహించగా 7 కేజీల 21 గ్రాములు దిగుబడి వచ్చిందని ఏఎస్ఓ రమణనాయక్ తెలిపారు.

కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక

చిలమత్తూరు: స్థానిక సాయి యేసు విద్యానికేతన్, మిథున్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో బెంగళూరులోని శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు గురువారం కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 192 మందికి వైద్య పరీక్షలు చేసి 109 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారని పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. డైరెక్టర్ బాలాజీ రెడ్డి, హెచ్ఎం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.